క్లుప్తంగా

రక్తదానానికి ముందుకు రావాలి



రక్తదానం చేస్తున్న యువత

చీపురుపల్లి: రక్తం కొరత కారణంగా అత్యవసర సమయాల్లో ఎంతో మంది ప్రాణాలు విడవాల్సి వస్తోందని, అందుకే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కో–ఆర్డినేటర్ బి.వి.గోవిందరాజులు కోరారు. పట్టణం లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో తొలిసారి సోమవారం రక్తదాన శిబిరం నిర్వ హించారు. శిబిరాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఆర్.డి.ప్రసాద్ ప్రారంభించారు. శిబిరంలో 24 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యరమ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్లు రెడ్డి రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నెలివాడలో హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: మండలంలోని 52 పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సోమవారం పరిశీలించారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శుల తో పాటు వీఆర్‌ఓలకు సూచించారు. విద్యుత్ సౌకర్యం, తాగునీరు కచ్చితంగా ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పటి నుంచే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ ఏఓ డి.వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



ధ్యాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఫిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ కళాధర్‌రెడ్డి

బొండపల్లి: రోజూ యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఫిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ కళాధర్‌రెడ్డి అన్నారు. గొట్లాం గ్రామంలో నిర్మించిన ఫిరమిడ్ ధ్యానకేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉరుకులు, పరుగుల జీవితంలో చాలా మంది ఒత్తిడికి లోనవుతున్నారని, ఒత్తడిని అధిగమించేందుకు యోగా చేయాలని సూచించారు. ఫిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు భీమనేని వంశీ కిరణ్, జిల్లా కన్వీనర్ వి.రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ప్రశాంతంగా పోలింగ్

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరు కానున్న ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రెండో రోజు ప్రశాంతంగా జరిగింది. గరివిడి ఎస్‌డీఎస్ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని శ్రీరామ్ విద్యాపీఠ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో రెండోరోజు సోమవారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరిగింది. రెండో రోజు 697 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1,473 ఉన్నట్లు ఎన్నికల అధికారులు చెబుతుండగా రెండు రోజులు కలిపి ఇప్పటికే 1,082 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రవచనం



రామాయణ అనుగ్రహ భాషణం చేస్తున్న అద్దంకి శ్రీనివాసాచార్య స్వామి

విజయనగరం టౌన్: రింగురోడ్డు టౌన్ సెంటర్ లేఅవుట్‌లో ఉన్న కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఒడిశా రాష్ట్రం బందుగాంనకు చెందిన అద్దంకి శ్రీనివాసాచార్యస్వామి సోమవారం సాయంత్రం చేసిన ఆధ్యాత్మిక ప్రవచనం ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. రామాయణంలోని వివిధ ఘట్టాలను ఆయన భక్తులకు సోదాహరణంగా వివరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జగనన్నతోనే జనరంజక పాలన

- ఎన్నికల ప్రచారంలో ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు



వెంకటరమణపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



వెంకటరమణపేటలో సీఎం జగన్, ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న యువత

శృంగవరపుకోట: జన నాయకుడు జగనన్నతోనే జనరంజక పాలన సాధ్యమని ఎస్.కోట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తిమిడి, గంగిరెడ్లకాలనీ, భర్తాపురం కాలనీ, వెంకటరమణపేట గ్రామాల్లో సోమవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంకటరమణపేటలో మాట్లాడుతూ అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామని, వివక్ష లేకుండా గ్రామాలను అభివృద్ధి చేశామ న్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందేలా సచివాలయ వ్యవస్థను సీఎం జగన్ నెలకొల్పారన్నారు. నియోజకవర్గంలో రూ.210 కోట్లతో ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులు చేపట్టామని, అలాగే ఎస్.కోట ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 10వేల మంది పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చామని, నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని, పలుగ్రామాల రోడ్లను పునరుద్ధరించామని వివరించారు. గ్రామాల్లో సీసీరోడ్లు, కాలువలు, గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్ నెస్ సెంటర్, కమ్యునిటీ భవనాలను నిర్మించామని తెలిపారు. దారపర్తి, చిట్టంపాడు, మారిక గిరిజన గ్రామాలకు రోడ్లు వేసేందుకు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు.ఏనాడూ గ్రామాల్లోకి వచ్చి ప్రజల ఇబ్బందులు చూడని టీడీపీ మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అమెరికా ఎమ్మెల్యే ఏం చేశారని తనని అడిగే ముందు, తన హయాంలో ఏం చేశారో చెప్పాలని అన్నారు. ఏనాడైనా ఒక్క ఇంటికి వెళ్లి వాళ్ల కష్టం తెలుసుకున్నారా అని లలిత కుమారిని ప్రశ్నించారు.గడప గడపకూవెళ్లిన చరిత్ర తనదని, వాళ్లలా ఉద్యోగాలు, మట్టి, ఇసుక అమ్ముకోలేదని, దారపర్తి పంచాయితీలో గిరిజన గ్రామాలను చూసిన తొలి ఎమ్మెల్యేను తానేనని అన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే హైమావతి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్ కె.శివరామకోటి, ఎంపీటీసీ రామచంద్రరావు, నాయకులు వాకాడ రాంబాబు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ యువత ఎమ్మెల్యే, జగన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

ప్రతి ఇంటికీ మేలు చేశాం..



జమ్మాదేవిపేటలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ మేలు జరిగిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జమ్మాదేవిపేట గ్రామంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు,మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్‌తో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కడుబండి,ఇతర నాయకులకు మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో మీ కుటుంబానికి మంచి జరిగిందని భావిస్తే మరో మారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. లంచాలు, సిఫార్సులకు తావులేకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు మంజూరు చేశామని చెప్పారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారని చెప్పారు. టీడీపీ నాయకులు కల్లబొల్లి మాటలు, బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే గ్రామంలో చంద్రబాబు,లోకేష్ పర్యటించి పలు హామీలను ఇచ్చారని, వాటిలో ఒక్కటైనా నెరవేర్చా రా అని ప్రజలను అడిగారు. మంచి చేసే వారు ఎవరో మోసగాళ్లు ఎవరో గుర్తించి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. ఎంపీపీ గేదెల శ్రీనివాస రా వు, నాయకులు బెహరా కిరణ్‌కుమార్, బెహరా వరహాలబాబు, బోజింకి ఎర్నాయుడు, కూరాకుల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి



మధుపాడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

- ఎన్నికల ప్రచారంలో గజపతినగరం ఎమ్మెల్యే అప్పలనరసయ్య



మధుపాడ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్/ గజపతినగరం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేశారని, ఆయన్ని ఆశీర్వదించి,వైఎస్సార్‌సీపీ మరోమారు ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించాలని ప్రజలను గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య కోరారు. మండలంలోని మధుపాడ, పురిటిపెంట, బగ్గాం, కొణిశ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికా రు. ఈ సందర్భంగా ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మాట ఇస్తే కచ్చితంగా చేస్తాడని, విశ్వసనీయతకు ఆయన మారు పేరని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగించారని, నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి మోసపూరిత, బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజా ర్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు లాంటి మోసగాడు రాష్ట్రంలో ఇంకొకరు లేరన్నారు. చంద్రబాబు హామీలన్నీ నీటి మూటలనేనని ఎద్దేవా చేశారు. స్థానిక సర్పంచ్ కడుబుట్ల పైడపునాయుడు, జెడ్పీటీసీ గార తవుడు, నాయకుడు బెల్లాన త్రినాథరావు, ఎంపీటీసీ స్వామినాయుడు, పార్టీ మండల అధ్యక్షులు బూడి వెంకటరావు, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, రేగ సురేష్, మంత్రి నరసింగరావు, గేదెల సన్యాసిరావు, సత్యం అప్పలనాయుడు, ఆదాడ గోపి తదితరులు పాల్గొన్నారు.

• వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శికి అందజేస్తున్న గరుగుబిల్లి సచివాలయ పరిధి వలంటీర్లు

మెరకముడిదాం: మండలంలోని గరుగుబిల్లి సచివాలయం పరిధిలో 18 మంది వలంటీర్లు సోమవారం రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి బి.రాజేశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రజలకు సేవ చేసే అవకాశం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని, తమపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తన మనుషులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి తమ సేవలను అడ్డుకోవడంతో మనస్థాపానికి గురై రాజీనామాలు చేశామని చెప్పారు.

గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును సన్మానిస్తున్న రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత, తదితరులు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: గీత కార్మికుల సంక్షేమం,అభివృద్ధికి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీపంలో నియోజకవర్గంలోని అయిదు మండలాల గీతకార్మికులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ కల్లుగీత కార్మికులకు ఎంతో మేలు చేశారన్నారు. గతంలో టీడీపీ పాలనలో గీత కార్మికులపై అక్రమ కేసులు పెట్టేవారని, బీమా, పింఛన్ సదుపా యం లేకుండా చేశారని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వం గీత కార్మికులకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. ప్రమాదవసాత్తు పూర్తిగా అంగవైకల్యం చెందినా, మృతి చెందినా బాధితుడి కుటుంబానికి రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించారన్నారు. అలాగే పాక్షికంగా వైకల్యం చెందితే రూ.5లక్షలు బీమా వర్తించేలా చేశారన్నారు. కల్లుగీత కార్మికుల సొసైటీల నుంచి గత ప్రభుత్వంలో కిస్తీలు కట్టించుకునే వారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్తం ఆ కిస్తీలను రద్దు చేసిందని గుర్తు చేశారు. అలాగే రాజకీయపరంగా యాత కులస్తులకు పెద్దపీట వేశామన్నారు.

యాత కులస్తులను గుర్తించింది వైఎస్సార్‌సీపీనే..

అతిథిగా హాజరైన రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత మాట్లాడుతూ యాత కులస్తులను గుర్తించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అన్నారు.రానున్న ఎన్నికల్లో యాత కులస్తులు వైఎస్సార్సీపీ వెంటే ఉంటారని స్పష్టం చేశారు. జగనన్న ప్రభుత్వం 50 ఏళ్లకే గీతకార్మికులకు పింఛన్ అందజేస్తోందన్నారు. యాత కులస్తులు అంతా ఐకమత్యంతో ఉండి కడుబండి శ్రీనివాసరావును మరోమారు ఎమ్మెల్యేగా చేసుకునేందుకు పనిచేయాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును యాత కార్పొరేషన్ తరఫున సన్మానించారు. ఉత్తరాంధ్ర యాత కుల సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు, రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ దమ్ము రమణ, కుల సంఘాల ప్రతినిధులు దుంగ వెంకటరమణ, గొర్లె సూరిబాబు, నియోజవర్గ పరిధిలోని 16 సొసైటీల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను పారదర్శకంగా అమలు చేసిన సంక్షేమ సారథి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు.చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్య, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మికి మద్దతుగా గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనులు వద్దకు , ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే, ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మళ్లీ వైఎస్సార్‌సీపీకి అధికారం కట్టబెట్టాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి: జి.అగ్రహారంలో డాక్టర్ బొత్స సందీప్‌తో కలిసి ప్రచారం చేస్తున్న యువత



గంట్యాడ: లక్కిడాంలో ఉపాధి పనుల వద్ద మాట్లాడుతున్న బొత్స సాయిగురునాయుడు



బొండపల్లి: బోడసింగిపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు జగదీశ్వరరావు,నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): తోండ్రంగిలో ఉపాధి వేతనదారులకు అభివాదం తెలుపుతున్న బొత్స సందీప్



గుర్ల: ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని చింతపల్లిపేట ఉపాధి హామీ వేతనదారులను కోరుతున్న బొత్స సందీప్



వేపాడ: వావిలపాడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



వేపాడ: నీలకంఠరాజపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, తదితరులు



లక్కవరపుకోట: జీమాళిలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ ఎం.శ్రీనిరాజు, సర్పంచ్ కృష్ణ



దత్తిరాజేరు: గడసాంలో ఫ్యాన్ గుర్తకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు



వేపాడ: జమ్మాదేవిపేటలో నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు



కొత్తవలస: పాతసుంకరపాలెంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, మాజీ ఎంపీపీ గొరపల్లి శివ



శృంగవరపుకోట: ఎస్.కోటలో ప్రచారం చేస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, తదితరులు



దత్తిరాజేరు: చినకాదలో ప్రచారం చేస్తున్న బూత్ కమిటీ సభ్యులు

పరిమళించిన మానవత్వం



వృద్ధురాలిని ఆటోలో వృద్ధాశ్రమానికి తీసుకువెళుతున్న కొత్తవలస కోర్టు టైపిస్ట్ విజయలక్ష్మి

కొత్తవలస:

స్థానిక విశాఖపట్నం–కొత్తవలస రోడ్డులోని రైల్వేస్టేషన్ సమీపంలో మర్రిచెట్టు కింద సోమవారం 80 ఏళ్ల ఓ వృద్ధురాలు సొమ్మసిల్లి పడిపోయి ఉంది. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో టైపిస్టుగా పనిచేస్తున్న విజయలక్ష్మి వృద్ధురాలని గమనించారు. వెంటనే వృద్ధురాలికి సపర్యలు చేసి ఆమె వివరాల ను అడిగారు. తనది సబ్బవరం మండలం గుల్లేపల్లి గ్రామమని, పేరు పుట్ట సన్నమ్మ అని వృద్ధురాలు చెప్పింది. తన కోడలు ఆస్పత్రికి తీసుకొస్తే వచ్చానని చెప్పిన తర్వాత వృద్ధురాలు స్పష్టంగా మాట్లాడలేకపోవడంతో విషయాన్ని జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ అథారటీ చైర్మన్ ఎస్.విజయ్‌చంద్రకు చేరవేశారు. దీంతో ఆయన స్పందించి వృద్ధురాలికి పూర్తిస్థాయిలో సపర్యలు చేయాలని, వృద్ధాశ్రమంలో చేర్పించాలని లీగల్ సెల్ ప్యానల్ అడ్వకేట్ డి.శ్రీనివాసరావును ఆదేశించారు. దీంతో వృద్ధురాలిని ఆటోలో తీసుకెళ్లి పెందుర్తి మండలంలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు.